## ప్రమాదకరంగా విద్యుత్‌తీగలు


వేలాడుతున్న విద్యుత్‌తీగలు

**హుస్నాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** మండలం లోని బల్లునాయక్‌తండాలో ప్రమాదకరంగా విద్యుత్‌తీగలు వేలాడుతున్నా అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించు కోవడం లేదని దీంతో పొలాలకు వెళ్లాలంటనే భయపడా ల్సిన పరిస్థితి నెలకొం దని రైతు లావుడ్య దేవయ్య ఆరోపిస్తున్నారు. వ్యవసాయబావుల వద్దకు రావలసిన రైతులతో పాటు పొలం పనులకోసం రావలసిన ట్రాక్టర్లు, ఇతర వాహనాలు సైతం రాకుండా రైతు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గమనించి అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు నిర్వహించి రైతాంగానికి సాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## రేవంత్‌రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**వర్గల్, డిసెంబర్ 18(ప్రభాతవార్త):** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బానిస సంకెళ్ళ పాలన నుండి విముక్తి కోసం అవినీతి పాలన అంతమొందించడం కోసం యాత్ర పేరుతో ప్రజల ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల యువజన కాంగ్రెస్‌నాయకులు సల్మాన్, మహబూబ్, ప్రసాద్, శ్యామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


రేవంత్‌రెడ్డితో యువజన కాంగ్రెస్ నాయకులు

## రైతులకు గుదిబండగా మారిన 'ధరణి'

### -కాస్తులో రైతులు-భూ రికార్డుల్లో జమిందారులు

**పాపన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:** భూమిని నమ్ముకుని జీవనోపాధి పొందుతున్న చిన్న, సన్నకారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ గుదిబండలా మారింది. కర్షకులకు కష్టలు తప్పడం లేదు. రాజులపాలన కాలం నుండి భూమిని నమ్ముకుని బతుకుతున్న తరతరాలుగా అనుభవిస్తున్న భూమి ధరణి పోర్టల్‌తో కర్షకులకు కష్టాలు తప్పడం లేదు. రాచరిక పాలనలో ప్రభువులకు సేవలందించిన వారికి రాజులు భూములను ధానం చేయడంతో సదరు భూమిని నాటి నుంచి సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నారు. రెవెన్యూరికార్డుల్లో కౌలు రైతులుగా(కాం 13లో) నమోదు చేసుకుని భూ రికార్డులలో నిక్షప్తమై భూహక్కు పట్టా పుస్తకాలు పొం దారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన రెవెన్యూ సవరణ చేస్తూ తీసు కున్న నిర్ణయానికి కౌలు రైతులకు శాపంగా మారడంతోపాటు భూ హక్కులను కోల్పోయి కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెవిన్యూ రికార్డు ల్లో_రాజుల పేర్లు ప్రత్యక్షం కావడంతో రాజుల వారసులము తామే నంటూ సదరు భూములను అప్పనంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. కొందరు రైతులు సదరు భూములను సాగు చేసు కుంటున్నా ప్రభుత్వం నుంచి పథకాలను అందుకోలేకపోవడం, బ్యాం కుల నుంచి పంట రుణాలను పొందలేక పడరానిపాట్లు పడుతున్నారు.

**దొరల భరిణిగా ధరణి...**

రాచరిక పాలన వ్యవస్థ కాలంలో వందలాది ఎకరాల భూములు కలిగిన దొరలకు ధరణి పోర్టల్‌తో తమది కాదనుకున్న భుములకు రెవిన్యూ రికార్డులో రాజుల పేర్లు ప్రత్యక్షం కావడంతో వారి పెత్తనం పెరిగిందని చెప్పవచ్చు. దొరలు ధానం భూములను విలువలు కట్టి వారి పేరున మార్చేందుకు ఏకరాలకు 60 వేలనుంచి 1లక్ష రూపాయల వరకు దండుకొంటూ కోట్లు గడిస్తున్నారు.

**ఆర్థికంగా నష్టపోతున్న రైతులు...**

నిజాం పాలనలో నిజాం ప్రభువుకు కుడి భుజంగా పేరొందిన రాణి శంకరమ్మ ఆస్థానం పాపన్నపేట నుంచి భాగ్యనగరంలోని బేగంపేట, దోమకొండ సంస్థానం వరకు పాలన చేసిన రాణి శంకరమ్మ పనిబాటల వారికి, సేవకులకు జీవనోపాధి కోసం భూములను దానం చేశారు. సదరు భూములకు బ్యాంకులు పంట రుణాలు అందించక పోతుం డటంతో రైతులు ఆర్థికంగా అవస్థలు పడాల్సి వస్తోందని చెప్పవచ్చు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### మాజీ మంత్రి గీతారెడ్డి


మాట్లాడుతున్న మాజీ మంత్రి గీతారెడ్డి

**జహీరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినాన్ని పుర స్కరించుకుని జహీరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముం దస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన క్రిస్మిస్ కేక్‌ను కట్ చేసి పండగ శుభాకాంక్షలు తెలి పారు. క్రిస్మస్ పండగను ప్రజలు ఆనందోత్సవాలతో, సోదర భావంతో ఘనంగా జరుపుకోవాలని గీతారెడ్డి సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్, ఝరాసంగం మండలాల ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్ రెడ్డి, దేవదాసు, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్,నాయకులు కండెం నర్సింలు, పి నరసింహారెడ్డి, భీమయ్య, అక్కబర్ హుస్సేన్, నరేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు పి నాగిశెట్టి, షాకీర్ అలీ, రాములు, గోపాల్, జ్యోతి మోహన్, మల్లారెడ్డి, రాజు, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఫుట్‌బాల్ టోర్నమెంటు


ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఫుట్‌బాల్ స్టేడియంలో ఆదివారం ఫుట్‌బాల్ టోర్నమెంటు పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఫుట్‌బాల్ టోర్నమెంటులో 15 టీంలు పాల్గొంటున్నాయి. ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ఆదివారం మాజీ మున్సిపల్ ఛైర్మన్, ఫుట్‌బాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కడవెర్గు రాజనర్సు చేతుల మీదుగా ప్రారంభించారు. మొదటి రోజు సాగిన పోటీల్లో 9 టీంలు పోటా పోటాగా తలపడ్డాయి. ప్రభుత్వ బాలుర పాఠశాల టీంపై సెంట్‌జాన్స్, మెరిడియన్ టీంపై అంబిటాస్, వికాస్ స్కూల్‌పై శ్రీ చైతన్య, సెంట్ పేటర్స్ స్కూల్‌పై తెలంగాణ మైనార్టీ గురుకుల టీం విజయం సాధించాయి. మరో మ్యాచ్‌లో మెరిడియన్ స్కూల్ టీంపై అర్కిడ్స్ పాఠశాల టీం విజయం సాధించినట్లు టోర్నమెంటు నిర్వాహకుడు అక్బర్ నవాబ్ తెలిపారు.

## ఛలో ఢిల్లీకి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొల్చారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం రాత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి రైలులో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గుడ్డి కృష్ణ, మాసాయిపేట మండల అధ్యక్షులు చేపూరి సాయిబాబా, పుర్రె మహేష్, రామాయంపేట మండల అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు నవీన్ తదితరులు ఉన్నారు.


ఢిల్లీకి తరలి వెళ్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

### మంత్రి హరీష్‌రావు


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**కొమురవెల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** కొమురవెల్లి మల్లన్న మన కొంగు బంగారమని.. రాష్ట్రానికే తలమానికం మల్లన్న జాతర అని రాష్ట్ర అర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మల్లన్న కళ్యాణోత్స వంలో పాల్గొన్న అనం తరం అయన మాట్లాడారు. మల్లన్న స్వామి వారి కళ్యాణం వైభవంగా జరగడం స్వామి వారికి బం గారు కిరీట ధారణ చేయడం సంతోషంగా ఉంద న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ అలయాలకు నిధులు మంజూరు చేస్తూ.. పురాతన అలయాలకు పూర్వ వైభవం తెస్తున్నారని తెలిపారు. గత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మల్లన్న అలయానికి సిఎం కెసిఅర్ రూ.30 కోట్ల కేటాయించారని తెలిపారు. వచ్చే యేటా మల్లన్న స్వామి కళ్యాణం వరకు కేతమ్మ, మేడమ్మల అమ్మవార్లకు ఒక కిలో స్వర్ణ కిరీటం తయారు చేస్తామన్నారు. రూ.1100 కోట్లతో యాదాద్రి నిర్మాణం జరుగడం సంతోషంగా ఉందన్నారు. కొండగట్టు అంజన్న అలయానికి రూ. 100 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మల్లన్నసాగర్ ప్రారంభం చేసి గోదావరి జలలతో సిఎం కెసిఅర్ మల్లన్న పాదాలు కడిగి మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి రూ.11 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, జనగామా ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి, కార్పొ రేషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్,ప్రతాప్‌రెడ్డి, అలయ చైర్మన్ గీస బిక్షపతి పాల్గొన్నారు.


సాధించిన పతకాలతో విద్యార్థులు

## కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** షావోలిన్ కుంపు ఇంటర్నేషనల్ వారు మొదటి సౌత్ ఇండియా కరాటే, కుంపు వారు కరాటే పోటీలు హైదరాబాద్‌లోని టోలిచౌక్ లింర గార్డెన్‌లో ఆదివారం జరిగాయని, ఈ పోటీల్లో మెదక్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ కరాటే ఇండియా వ్యవస్థాపకులు, డైరెక్టర్ కరాటే సీనియర్ మాస్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కరాటే, కుంపు పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు గర్ల్స్ బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో నీతన్య సిరి (గోల్డ్), సీనియర్ బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఐశ్వర్య (గోల్డ్), అండర్- విభాగంలో విశిష్టరాజ్ (గోల్డ్), హిందు (సిల్వర్), శ్రీవర్షిత (బ్రౌన్జ్), అండర్-10 విభాగంలో పల్లవి (గోల్డ్), ప్రణవి (సిల్వర్), అక్షర (బౌన్జ్), బాయ్స్ కటాస్ విభాగంలో అండర్-10 విభాగంలో అఖిల్ (గోల్డ్), స్వరూప్ (సిల్వర్), ఉజెర్ (బ్రౌన్జ్), అండర్-12 విభాగంలో అబ్దుల్లా (గోల్డ్), గౌతమ్ (బ్రౌన్జ్), నిక్షిత్ (బ్రౌన్జ్)లు ఈ పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. ఈ కరాటే పోటీలకు దినకర్, రియాజ్‌లు టీమ్ కోచ్‌లుగా ఉన్నారన్నారు. ఈ కరాటే, కుంపు పోటీలకు చిన్నగౌడ్ ముఖ్య అతిథిగా వచ్చి ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

**కౌడిపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** మదిరాజులకు గ్రామ పెద్ద చెరువును అంకితం చేసి మత్స్యకార సంఘం సహకారంతో ఉచితంగా చేపల పంపిణీ చేసి ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే సదాశివపల్లి గ్రామాన్ని సందర్శించి ముదిరాజ్ సంఘంకు కనికలచెరువు సర్టిఫికెట్‌ను సంఘం అధ్యక్షుడికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకనుంచి కనికలే చెరువును ముదిరాజ్‌లకు అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మత్స్యసహకార సంఘం ఎడిఏ రజిత, సర్పంచ్ శోభ నరసింహరావు, మాజీ సర్పంచ్ బోయిన వీరయ్య, కనికలెచెరువు అధ్యక్షుడు చెప్పాలా వెంకటయ్య సభ్యులు రాయగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.


కనేకల్ చెరువు సర్టిఫికెట్‌ను ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్యకు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


ఈదులపల్లిలో గ్రామదేవతలవిగ్రహాల ప్రతిష్టాపనలోపాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్

## ఈదులపల్లిలో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన

**ఝరాసంగం, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని ఈదులపల్లి గ్రామం ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారింది. గ్రామంలో ఆదివా రం గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తిభావంతో కొనసాగాయి. వేద పండితులు మంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించిన ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను పురస్కరించుకుని గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, పుట్టింటి నుంచి అత్తారింట్లకు వెళ్లిన గ్రామ ఆడపడుచులు తమ కుటుంబ సభ్యులతో గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాలను పురస్కరించుకుని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, గ్రామ సర్పంచ్‌బస్వరాజ్ పాటిల్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజల్లో పాల్గొన్నారు.

### హత్నూర తహసీల్దార్ కార్యాలయంలో

## పనిచేయని పాస్‌బుక్ ప్రింటర్

### భూములు కొన్న రైతులకు తప్పని తిప్పలు

**హత్నూర డిసెంబరు 18, ప్రభాతవార్త:** హత్నూర తహసీల్దార్ కార్యా లయంలో భూములు రిజిస్ట్రేషన్‌లు చేసుకునే వారికి తిప్పలు తప్పడం లేదు. భూముల రిజిస్ట్రేషన్ల సందర్భంగా భూములు కొనుగోలు చేసిన అనంతరం, యజమాని పేరున ఆభూమీ ఆదే రోజు మార్పు జరుగుతుంది. అదేవిధంగా అతడికి అంతకుముందు అదేగ్రామంలో భూమ ఉండి, పాసు పుస్తకం కలిగి ఉన్న రైతులకు ఆదే రోజు, కొనుగోలు చేసిన భూమికి సం బందించిన వివరాలు ప్రింట్‌చేసి ఇవ్వవచ్చు. అందుకు సంబందించి తహసీ ల్దార్ కార్యాలయంలో ఒక ప్రింటర్‌ను ఏర్పాటు చేశారు. నిమషాల వ్యవధి లో రైతువద్ద ఉన్న పాసుబుక్కులో ఆరైతు కొత్త లావదేవిల వివరాలు పోందు పరచవచ్చు. అందుకు సంబంధించిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. కాని హత్నూర తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ప్రింటర్ నెలల తరబడి పనిచేయకపోవడంతో భూములు కొనుగోలు చేసిన, యజ మానులకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. భూములు కొనుగోలు చేసిన ప్పటికి, వాటిని తమ పాసు బుక్‌లలో నమోదు చేసుకొని, చూసుకొనే అవ కాశం లేకుండా పోయిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసర మనుకుంటే పక్క మండలంలోని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పాస్ బుక్ ప్రింట్ చేసుకోండంటూ అదికారులు ఉచిత సలహా ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. హత్నూర తహసిల్దార్ కార్యాలయంలోని ప్రింటర్ పనిచేయడంలేదని, దానికి రిపెరింగ్ చేపిస్తామంటూ నెలల తరబడి చెబు తున్నారు కాని, రిపెరింగ్ చెయించడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై హత్నూ డిప్యూటి తహసిల్దార్ నరేందర్‌ను వివరణ కోరగా, ప్రింటర్ చెడిపోయిన మాట వాస్తవమేనని, రిపెరింగ్ కోరకు చెప్పడం జరిగిందని అన్నారు. ప్రింట్ కావాలంటే, చిలిప్‌చెడ్, నర్సాపూర్ మండల కార్యాలయాలలో రైతుల పాస్‌బుక్ ప్రింట్‌చేస్తూన్నారని అన్నారు.


గోవింద్‌రాజ్‌పల్లి గ్రామంలో పరాధీనమైన ప్రభుత్వ భూమి

## లీజు పేరుతో ప్రభుత్వ భూమి హస్తగతం

**హత్నూర డిసెంబరు 18,ప్రభాతవార్త:**

పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూమి, ఇతరు లకు వరంగా మారిం దనడానికి గ్రామంలోని ప్రభుత్వ భూమే నిదర్శనమని హత్నూర మండల ం గోవింద్ రాజ్‌పల్లి గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అసైన్‌మెంట్ ద్వారా పంపిణీ జరిగిన వ్యవసాయభూమిలో ప్రస్తు తం అసలు లబ్ధిదారులకు బదులు, ఇతరులు పాగవేశారని ఆరోపిస్తున్నారు. పాగవేసిన వారు అందులో వ్యవసాయ బోర్లు వేయడం, షెడ్డు వేయడం వంటి పనులు చేపడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తూన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గోవింద్‌రాజ్‌పల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 131లో, ప్రభుత్వం భూమిలేని పేదలను గుర్తించి, అసైన్డ్ మెంట్ కమిటీ ద్వారా భూపంపిణీ చేసిందన్నారు. ఈ సర్వేనెంబర్‌లో గోవింద్‌రాజ్‌పల్లి గ్రామానికి చెం దిన లబ్ధిదారులతో పాటు, పక్కనే ఉన్న నాగుల్ దేవులపల్లి గ్రామానికి చెందిన పలువురు భూమిలేని పేదలను గుర్తించి, వ్యవసాయ భూమిని పంపిణీ చేసిందని చెప్పారు. అనంతరం లబ్ధిదారులు స్వాధీ నంలో ఉన్న భూములలో పంటలు పండించుకు న్నారని తెలిపారు. ఇటీ వల కొందరు ప్రభుత్వం తమకు కేటాయించిన, అసైన్డ్‌మెంట్ భూమిని ఇతరు లకు అమ్ముకున్నారని వారు తెలిపారు. లబ్ధిదారుల అవసరాలను ఆసరాగా చేసుకున్న కొందరు, ఎంతో కొంత ముట్టచెప్పి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి సమీపంలో ఉండటంతో, అవకాశం కోసం ఎదురు చూసిన సదరు వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమీలో పాగ వేశారని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసు కోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే విషయంమై సదరు వ్యక్తిని వివరణ కోరగా, ప్రభుత్వ భూమీ తమ స్వాధీనంలో ఉన్న మాట వాస్తవమేనన్నారు. ఆ భూమిని ఐదు సంవత్సరాల కోసం లీజుకు తీసుకున్నామని, బాండ్‌పేపర్లు రాసుకున్నామని పేర్కొనడం గమనర్హం.

## 'డైలమా'లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు!?

**హుస్నాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకంపై భగ్గుమంటున్న నేతలు శీర్షికన రెండు రోజుల క్రితం ప్రచురితమైన వార్త కథనంతో మార్కెట్ కమిటీకి పాలకవర్గం ఎంపిక చేసుకున్న పలువురు డైరెక్టర్లు డైలమాలో కొట్టుటిట్టాడుతున్నారు. ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయంతో తమకు కూడా వ్యతిరేకత వ్యక్తమవుతందో ఏమోనని మదన పడుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు ఎంపికైనాసభ్యులు ప్రభాతవార్త తో ఈ విషయంపై తర్జనభర్జన పడుతున్న విషయంపై తలో రకంగా మాట్లాడుతున్నారు. తమను ఎంపిక చేసుకున్న పాలకవర్గం మాటను ఒప్పుకోవాలా లేక ఎలాంటి క్యాడర్‌తో సంప్రదింపులు జరపకుండా నిర్ణ యం తీసుకున్న వారి పక్షాన ఉండాలో తెలియక గుబులు చెందుతన్నారు.


హుస్నాబాద్ పట్టణంలోని మార్కెట్‌కమిటీలో అపరాల ప్రాంగణ

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

**సదాశివపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివ పేట మండలం సూరారం గ్రామ శివారులో గల గంగకత్వ వాగులో ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైయిందని, దాదాపు 15 రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడి శవం నీటిలో నాని ముఖం భాగం శర్మం ఊడిపోవడం వల్ల మృతదేహం గుర్తు తెలియని స్థితిలో ఉందన్నారు. మృతుడి శరీరంపై నీలిరంగు జీన్స్‌ప్యాంట్ ధరించి ఉన్నాడు ఎవరైనా మృతుడిని గుర్తు పడితే సదాశివపేట పోలీసులకు సమాచారం అందించగలరు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**మనూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బాదల్‌గావ్‌లో ఆదివారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం... బాదల్‌గామ్ గ్రామానికి చెందన అల్లదుర్గం ఈశ్వరప్ప(58) తుమ్నూర్ గ్రామ శివారులోని సాంబశివ ఆలయం వద్ద సాన్నాలు ఆచరించి, బట్టలను ఆరేసుకుంటున్న క్రమంలో విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆలయం పక్కలో ఉన్న చెరువు పంటను ఆడవి పందుల బెడద అధికం కావడంతో చేను చుట్టూ కరెంటు వైర్లు బిగించారు. రాత్రి అమర్చిన వైర్లు ఉదయం తీసేయకపోవడంతో ప్రమాదం జరిగినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. మృతుడికి 5 మంది కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్థులు వివరించారు.

## తల్లి, భార్య కాళ్లు నరికిన వ్యక్తి అరెస్ట్

**హుస్నాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పెళ్ళి చేసుకున్న యువతిని కళ్లల్లో పెట్టుకుని చూసుకోవాల్సిన భర్త అనుమానం పెనుభూతమై విచక్షణ కోల్పోయి కట్టుకున్న ఆలితో పాటు తల్లిని సైతం కాళ్లు చేతులు నరికిన బదునాపురం రమేష్‌కు అదుపులోకి తీసుకున్నట్లు సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ తెలిపారు. ఈ సంఘటనలో కట్టుకున్న భార్యతో పాటు తల్లిని అతి కిరాతకంగా కాళ్లు చేతులు నరికిన రమేష్ ఈనెల 5 సోమవారం సంఘటనకు పాల్పడ్డాడు. బదునాపురం రమేష్‌ను హుస్నాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు నిందితుడు రమేష్‌పై గతంలోనూ అక్కన్నపేట మండలంలోనూ ఇతర కేసులు ఉన్నట్లు సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ తెలిపారు.


కేసు వివరాలు తెలుపుతున్న సిఐ,ఎస్ఐ ఎర్రల కిరణ్,శ్రీధర్

# కిటకిటలాడిన వనదుర్గాదేవి మాత ఆలయం

**పాపన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్య లో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆల యానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మం జీరా డ్యాంలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం నింపడం, కుంకుమార్చన, బోనాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఒ సార శ్రీనివాస్‌లు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవి వీర్‌కుమార్, నర్సింలు, వరుణాచారిలతో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.


పూజలు అంఅదుకుంటున్న వనదుర్గా భవాని మాత, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

# చిన్నారులపై.. చలి పంజా

బయట తిరగడంతోనే..

చలికాలంలో చిన్నారులు, వృద్ధులకు అనేక అనారోగ్యాలు వస్తుంటాయి. నెలనుంచి చలిబాగా పెరిగింది. పిల్లల్లో రోగనిరోధకశక్తి తగ్గటంతో జ్వరాలు, దగ్గు, జలుబు, శ్వాసకోశ ఇబ్బందులు వస్తుంటాయి. సాధ్యమైనంత వరకు చిన్నారులను ఉదయం, సాయంత్రం వేళల్లో బయట తిరగనీయకుండా చూడాలి. చల్లని పదార్థాలైన ఐస్‌క్రీం, ఫ్రిజ్‌లో పెట్టిన ఫ్రూట్ సలాడ్, శీతల పానియాలు దూరంగా ఉంచాలి.



**పెరుగుతున్న ముక్కు, గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు**

**లక్షణాలతో ఆస్పత్రులకు క్యూకడుతున్న బాధితులు**

**తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన**

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: చలి ప్రభావంతో చిన్నారులు వివిధ అనారోగ్యాల భారినపడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నెలరోజుల నుంచి జ్వరాలు, జలుబు, దగ్గు, గొంతునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు,న్యూమోనియా, చర్మ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. ఇలాంటి లక్షణాలతో ఉన్న చిన్నారులతో నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులల్లో కిక్కిరిసి పోతున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లను, న్యూమోనియా,బ్రాంకైటీస్,ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత పదిరోజుల నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది 1000-1500వరకు ఉంటుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ,ఉస్మానియా,ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది.చిన్నారుల్లో వ్యాధి నిరోదకశక్తి తక్కువగా ఉండటం వల్ల, టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల న్యూమోనియాసమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఇది ప్రధానంగా పీల్చే గాలి, తాగే నీరు ద్వారా వ్యాధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

**ఈ జాగ్రత్తలు అవసరం..** ఈకాలంలో పొగమంచు ఎక్కువ.ఫలితంగా గాలిలో కాలుష్యంపైకి పోదు. పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు, షూ, చేతులకు తొడుగులు,కాళ్లు చేతులకు కప్పి ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు,ఎన్ఐసీయూ ఉన్న శిశువులు,అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు. గర్భిణులు,అయిదేళ్ల లోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం, సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి. బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు, చేతులు, ముఖం సబ్బుతో కడుక్కోవడానికి మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు,నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగు దొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి. పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి. సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు.. పిల్లలు, వృద్ధులు,న్యూమోనియా,స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాకి ్సన్లు తీసుకోవాలి.

## ఉర్రూతలూగించిన సినీ టీవి కళాకారుల కళోత్సవ వార్షికోత్సవం



సభలో ప్రసంగిస్తున్న మామిడిహరికృష్ణ, అనిల్‌కుమార్, రాజశేఖర్, పృథ్వీరాజ్, గోవింద్‌శ్రీనివాస్, ప్రదీప్, పద్మరేఖ, గోంగూరశ్రీనివాస్ తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 18 ప్రభాతవార్త : సినిమా, టీవి రంగాలకు కుల, మత, భాష, ప్రాంతీయ బేధాలుండవని, సమాజంలో ప్రజలకు ప్రధానం వినోదమే కాకుండా విజ్ఞానాన్ని కూడా అందించే శక్తి, బాధ్యత ఈ పరిశ్రమలకు ఎంతగానో ఉందని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఆదివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ మూవీ అండ్ టీవి ఆర్టిస్ట్స్ అసోసియేషన్ దశమ వార్షికోత్సవాన్ని అంతర్జాతీయ ప్రాముఖ్యత కల్గిన జాతీయ రవీంద్రభారతి వేదికపై కన్నులపండువగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తెర వెనుక నటించే ప్రదర్శనలకంటే అశేష ప్రేక్షక జనసందోహం ముందు వేదికపై ప్రదర్శనలివ్వడం కష్టమైనే ఎంతో ఇష్టం కృషితో అద్భుతంగా ప్రదర్శనలిచ్చారని ప్రశంసిస్తూ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, గోవింద్ శ్రీనివాస్, పృథ్వీరాజ్‌లతోపాటు కార్యవర్గాన్ని, సభ్యులు, కళాకారులను అభినందించారు. సంఘ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు రాజశేఖర్, 30ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్‌లు కొవిడ్ కారణంగా కుదేలైన ఈ పరిశ్రమలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకొని నిలదొక్కుకునేందుకు సంపూర్ణ సహకారమందించాలని, ఆర్టిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎంటిఎయు.ఆర్ ృ' వెబ్‌సైట్‌ను తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, తెలుగు ఫిలిమ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సిపిఎస్ఎన్.దొర, డా. మామిడి హరికృష్ణ, ప్రశాంత్‌గౌడ్, నటులు ప్రదీప్, గోవింద్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రాము, పద్మరేఖ, కెపి.రెడి, గోంగూర శ్రీనివాస్, మునీంద్రబాబు, కనకదుర్గమ్మ, స్వప్న, మాధురి, రామ్మోహన్, కామేష్‌గౌడ్, రజిని, దశరథ్, ప్రభు, సినీ ఆర్టిస్టులు, సెలబ్రిటీలు తదితర ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. సంఘ 10వ కుటుంబ కళోత్సవంలో పౌరాణిక ఏకపాత్రాభినయాలు, లఘు సాంఘిక నాటకం, కామెడీస్కిట్స్, తంబోలా, మైమ్, మిమిక్రీ, ఆటలు పాటలతో విచ్చేసిన అశేష ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తూ మంత్రముగ్ధులను చేశారు.

## పేద ప్రజలకు బిజెపి అంకితం : ఎంపి లక్ష్మణ్



బహిరంగసభలో పాల్గొన్ని మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్‌కె.లక్ష్మన్

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 18 ప్రభాతవార్త: పేద ప్రజలకు అంకింతమైన పార్టీ బిజెపి అని రాజసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మన్ అన్నారు.గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,దళితమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్‌బిస్వా ఆద్వర్యంలో గత మూడు రోజు చేపట్టిన పాదయాత్ర ముగింపు బహిరంగసభను నేతాజీనగర్‌లో ఏర్పాటు చేశారు.ఈబహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాజసభ్యసభ్యులు డాక్టర్ కె.లక్ష్మన్ హాజరై బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్‌గా డాక్టర్ సురేఖ రెండు సంవత్సరాలపాటు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి పాదయాత్ర చేపట్టడం అభినంద నీయమన్నారు. పార్టీలో దళితమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా చురుకైన నాయకుడిగా గుర్తింపుపొందాడన్నారు.రెండు సంవత్సరాల కాలంలో కార్పొరేటర్ దంపతులు చేసిన అభివృద్దిని పుస్తక రూపంలో ప్రజల ముందు పెట్టి ఎవరు చేయనటువంటి సాహసాన్ని చేయడం అభినం దనీయమన్నారు. ఇది కార్పొరేటర్లుకు మార్గదర్శకం అవుతుందన్నారు. కష్టపడి డివిజన్‌ల్లో ప్రజలకు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రికెసిఆర్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు తమ ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా బిజెపిఅధ్యక్షులు వి.పాండుయాదవ్, జనరల్ సెక్రటరీ రఘునందన్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం బిజెపి నాయకులు జ్ఞానేశ్వర్, రాకేష్, కిషోర్, వివేక్, అరవింద్, రంజిత్‌కుమార్, నిర్మల్ రాజ్, పరమేశ్వరి బాబురావు,ఉమామహేశ్వరి,నితిన్‌నందేకర్, రాణిలతో పాటువందలాదిమంది బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న వ్యాయామ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

**బీసీ సంక్షేమసంఘం జాతీయ**

**అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**

**తెలంగాణ నిరుద్యోగ, ప్రైవేట్ వ్యాయామ విద్య**

**ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా**

**మద్దతు తెలిపిన ఆమ్ ఆద్మీ, లోక్‌సత్తా నాయకులు**



మహాధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

ధర్నాచౌక్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణ య్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ నిరుద్యోగ మరియు ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పి.ఈ. టీ, పి.డి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై కృష్ణయ్య మాట్లాడు తూ వ్యాయామ విద్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహారి స్తున్నాయని ఆరోపించారు. ఒలింపిక్స్‌లో మన దేశం వెనుకబడటానికి కారణం వ్యాయామ విద్యపై ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవటమేనని అన్నారు. శరీరానికి వ్యాయామం లేకపోవటం వల్లనే నేడు చిన్న వయ సులోనే బీపీ, మధుమేహం, గుండెజబ్బులు వంటి వాటి బారిన పడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం తినండి, తాగండి అనే విధంగా వ్యవహరిస్తోంది తప్ప యోగా చేయండి, వ్యాయామం చేయండి, ఆరోగ్యాలను కాపాడుకోండని చెప్పటం లేదని అన్నారు. వ్యాయామాన్ని ప్రోత్స హిస్తేనే విద్యార్థులు విద్యలో ముందుంటారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, యూనివర్సిటీలలో మొత్తం 22,600 పీఈటీ, పీడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ముషీరాబాద్ నాయకురాలు ఇందిరాశోభన్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాయామం ఉంటేనే మానసిక, శారీరక ఆరోగ్యం బాగుండి, విద్యలో రాణిస్తారని, అటువంటి వ్యాయామం విద్యార్థులకు లేకుండా చేయటం దుర్మార్గమని విమర్శించారు. పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు లేకుం డా చేస్తూ పేద విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి తన ఇంట్లో, తన ఫామ్ హౌస్‌లలో మాత్రం జిమ్‌లు పెట్టుకున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వ్యా యామ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టియూపిఈటిఏ అధ్యక్షులు మాదగోని సైదులు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, టియూపిఈటీఏ నాయకులు యాదగిరి, ఆంజనేయులు, గురు, ఎం.రాజు, లక్ష్మణ్, శ్రీని వాస్, సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజలో ప్రభుత్వవిప్ గాంధీ



ప్రభుత్వవిప్ గాంధీని సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్‌లోని వెంకటేశ్వరనగర్‌లో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి పాల్గొన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు అరికెపూడి గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, రాంచందర్, రామారావు, చంద్రమోహన్‌సాగర్, ఎర్రలక్ష్మయ్య, విద్యాసాగర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**మతసామరస్యానికి ప్రతీక గ్యార్మి ఉత్సవాలు : ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**

గార్మి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ప్రభుత్వవిప్ గాంధీ పేర్కొన్నారు.

## ప్రకృతి సౌందర్య వైభవం.. రాష్ట్రపతి నిలయం



నక్షత్ర పార్కు



ప్రకృతి ఒడిలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం

అల్వాల్, డిసెంబరు 18 ప్రభాతవార్త: ప్రకృతి సౌందర్యం ఔషద నక్షత్ర ఉద్యావనాలు నీటి ఫౌంటేన్‌లు దశాబ్ధాం నాటి నాటు భావి నిజాం కళా నైపుణ్యతకు రాజ ఠీవికి చరిత్రకు దర్పణంగా నిలుస్తుంది రాష్ట్రపతి నిలయం. అహ్లాదకరమైన వాతావరణం ప్రతి ఒక్కరిని కట్టిపడేస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. శీతాకాల విడిదికి వచ్చే రాష్ట్రపతులు కుటుంబ సమేతంగా బస చేయడానికి అమితాసక్తిని కనపరుస్తారు.1860లో నిర్మించిన రాజప్రసాదంలో ఎన్నో విశేషాలు వింతలు. నిజాముల నిర్మాణ కౌశలతకు నిలువెత్తు సాక్షం ఇది. భవనం నిర్మాణంలో అప్పటి ఇంజనీరింగ్ నైపుణ్యం అడుగడుగునా కనపడుతుంది. చారిత్రాత్రకమైన భవనాన్ని పౌరులు ప్రతి ఒక్కరూ తిలకించాల్సిన అవసరం ఉంది.

**చారిత్రక నేపధ్యం..** 1860 సంవత్సరంలో నిజాం నజీర్ ఉద్ దావ్లా విశ్రాంతి మందిరంగా ప్రస్తుత రాష్ట్రపతి నిలయాన్ని నిర్మాణం చేశారు. అనంతరం బ్రిటీషర్ల రెసిడెంట్‌గా ప్రఖ్యాతి గాంచింది. సైనిక విభాగాలు బొల్లారం పరిసరాలులో కొలువు తీరిన నేపధ్యంలో సైనిక ఉన్నతాధికారులు ప్రధాన ఆవాసంగా మారింది. 1948లో నిజాం స్టేట్ భారతదేశంలో విలీనమైన తరువాత దక్షిణాది రాష్ట్రాలకు రాష్ట్రపతి నిలయంగా వెలుగులోకి వచ్చింది. నిలయంలో ప్రత్యేకంగా దర్బార్ హాల్, డైనింగ్ హాల్, మోర్నింగ్ రూమ్, సినిమా హాల్‌తో పాటుగా మరో ప్రత్యేక ఆకర్షణ డైనింగ్ హాల్. డైనింగ్ హాల్ నుంచి వంట గది వరకు భూగర్భ మార్గం ఉంటుంది. వంట గది నుంచి నేరుగా ఆహార పద్దార్థాలు రాష్ట్రపతి డైనింగ్ హాల్‌కు తీసుకుని వచ్చే మార్గం ఇది. 158 సంవత్సరాలు నాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఈ మార్గం సాక్షంగా నిలుస్తుంది. భవన నిర్మాణం సందర్భంగా ఏర్పాటు చేసిన నాటు భావి ఇప్పటికి సేవలు అందిస్తోంది. భావిలో ఇప్పటికి నీళ్ళు పుష్కలంగా ఉండడం విశేషం. భావిని అప్పట్లో స్విమ్మింగ పూల్‌గా కూడా వాడుకునే వారట.

**ఔషద, నక్షత్ర ఉద్యానవనాలు..** ప్రకృతి ప్రేమికులను మంత్ర ముగ్ధులను చేసే వాతావరణంలో ఔషద, నక్షత్ర ఉద్యాన వనాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రంలోని 116 ఔషద మొక్కలకు ప్రత్యక్షంగా ఇక్కడ చూసే అవకాశం ఉంది. 2009 సంవత్సరంలో ఔషద ఉద్యానవాన్ని ఏర్పాటు చేశారు. సర్పగంధ, కలబంద, సిట్రోనెల్లా, లెమన్ గ్రాస్, కోరియండర్, శ్యాండల్ ఉడ్, రబ్బర్ రోజ్, జాస్మిన్, కలేమేగ్, తులసి, ఖుస్, జెరినాయమ్ తదితర ఔషద మొక్కలు ఉన్నాయి. ఔషద ఉద్యానవనం వైపు అడుగులు వేసే కొద్ది మొక్కలు సువాసనలు తాకుతూ ఉంటాయి. అరగంట పాటు ఉదా ్యన వనంలో సమయాన్ని గడిపినట్లయితే ఔషదాలు సువాశనలకు శరీరంలోని కొన్ని రోగాలు నయం అవుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవన్, నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సంయుక్తంగా ఔషద ఉద్యాపవనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ సనాత ధర్మాలు వేధాలులో ఉన్న నక్షత్రాలకు సంబంధించి ఉద్యానవనాన్ని నక్షత్ర వాటిక పేరిట 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారు. నక్షత్రాలు పేర్లుతో 27రకాల మొక్కలు ఉద్యానవనంలో తిలకించవచ్చు.

**ఫ్రూట్ గార్డెన్..** రాష్ట్రపతి నిలయంలోని 35 ఎకరాలులో ఫ్రూట్ గార్డెన్ ఏర్పాటు చేశారు. 4500 రకాలు వివిధ పళ్ళు మొక్కలు ఇక్కడ ఉన్నాయి. మామిడి, సపోట, అమ్లా, జామకాయి, సీతాఫల్, కొబ్బరి మొక్కలు అధికంగా ఫ్రూట్ గార్డెన్‌లో ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఫ్రూట్ గార్డెన్‌లో పండిన పళ్ళును విందులో ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్రపతి స్వయంగా వాటి రుచిని చూస్తారు. పళ్ళు మొక్కలను ప్రత్యేక శ్రద్దతో పెంచడం జరుగుతుంది.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 18ప్రభాతవార్త:శివలాల్ ఎడ్యుకేషన్ సొసైటి ఆద్వర్యంలో రిలయన్స్ హైటెక్ స్కూల్,శివలాల్‌నగర్,జియాగూడ, రహింపురా,తాళ్లగడ్డలలో 2022 సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.లాల్ బహదూర్‌ప్లే గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్‌డైరెక్టర్ ఠాకూర్ దేవేందర్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మన సంస ్కృతి పట్ల అవగాహన కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.పాఠశాల ప్రిన్సి పల్ ఠాకూర్ జితేందర్‌సింగ్ మాట్లాడుతూ మారుత్ను కాలానికి అనుగుణంగా విద్యతోపాటు సంస్కృతి,సంప్రదాయాలను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. మాజీ పార్లమెంట్‌సభ్యులు ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, లాల్‌సింగ్, శశికళ, సయ్యద్‌హసన్, టిపిసిసి కార్యదర్శి ప్రేమ్‌లాల్ పాల్గొన్ని ప్రసంగించారు. ఈకార్యక్ర మంలో ఠాకూర్‌నితిన్‌సింగ్, చంద్రశేఖర్, సంతోష్‌సింగ్, మల్లేష్‌యాదవ్, సుధీర్‌సింగ్, మనోజ్ సింగ్, అజయ్‌సింగ్ లతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



మంత్రి తలసాని కలిసినటిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, నందుకుమార్‌లు

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. చుడీబజార్ హరిజన సేవక్ మండలి కమిటి ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆద్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిశారు.చుడీబజార్ హరిజన సేవక్ భవనంపై అదనపు భవనం నిర్మాణం కోసం మంత్రి తలసానికి విన్నవించగా అందుకు స్పందించి అదనపు భవనం కోసం జోనల్‌కమీషనర్ రవికిరణ్‌కు ఆదేశాలు జారీ చేయగా, భవనం నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి,నిధులను కేటాయిం చారు. పనుల పురోగతి కోసం కమిటి సభ్యులను వెంటబెట్టుకుని ఆనంద్‌కుమార్‌గౌడ్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెళ్లగా,అందుకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోహిందీనగర్ స్పోర్ట్‌కాంప్లెక్స్, బేగంబజార్ చేపలమార్కెట్ నిర్మాణం,కేర్‌ఆసుపత్రి ప్రక్కనే ఉన్న డబుల్ నిర్మాణం పనులతోపాటు అనేక అభివృద్ధి పనులు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు జరుగుతున్నట్లు చెప్పారు. మంత్రిని కలిసినవారిలో టిఆర్ఎస్ జాంబాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్,హరిజనసేవక్‌మండలిప్రతినిధులు ఎం.కృష్ణ, ఎం.ధర్మేందర్, ఎం.గోవర్దన్, దేవేందర్, కిషోర్, ఎస్.సంజయ్, నాగేశ్వర్‌రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కోసమే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం

చిక్కడపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త: దేశ అభ్యున్నతిలో భాగం పంచుకోవాలనే సంకల్పంతో సిఎం కెసిఆర్ భారతీయ రాష్ట్ర సమితిగా మార్చారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్.రామారావు, ఆర్.శ్రీనివాస్, జి.ప్రసాద్, పండునాయక్, సారయ్య, ఎల్లయ్య, పివై.రాజు, దాయకర్ తదితరులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాను కలిసి అభినందించారు.

## జాతీయ సెమినార్‌కు అంబేడ్కర్ యూనివర్సిటీ ప్రతినిధులు



సదస్సుకు హాజరైన మహేశ్వర్‌గౌడ్, కిశోర్‌బాబు, రాజశేఖర్

హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త: గతమూడు రోజులుగా బీహార్ రాష్ట్రంలోని లలిత్ నారాయణ్ మహిళా యూనివర్సిటీలో జరుగుతున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫడరేషన్ జాతీయ స్థాయి సెమినార్‌కు నగరంలోని డాక్టర్ బిఆర్ అబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి ముగ్గురు ప్రతినిధులు హాజరయ్యారు. అంబేడ్కర్ యూనివర్సిటీ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు జి.మహేశ్వర్‌గౌడ్ టిఓఎస్‌ఎ అధ్యక్షులు కిశోర్‌బాబు, జనరల్ సెక్రటరీ కెటి రాజశేఖర్‌లు పాల్గొన్నారు.ఈసదస్సులో నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీమీద విస్త్రతమైన చర్చ జరిగిందని మహేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు.

## ముగ్ధమనోహారం కూచిపూడి నృత్యం



అంజనిశ్రీత కూచిపూడి నృత్యప్రదర్శనలో ఓ దృశ్యం

రవీంద్రభారతి, డిసెంబరు 18 ప్రభాతవార్త : త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ నర్తకీమణి, నాట్యగురువు డా. అలేఖ్య పుంజాల శిష్యురాలు సంగిరెడ్డి అంజనిశ్రీత కూచిపూడి నృత్యప్రదర్శన నేత్రపర్వం, ముగ్ధమనోహరంగా సాగింది. కామర్స్‌లో పీజిచేసి చార్టర్డ్ అకౌంటెన్సీ చేస్తున్న అంజని భారత శాస్త్రీయ కళలపట్ల ఆసక్తి, మమకారంతో గత 15ఏళ్లుగా గురువు అలేఖ్య వద్ద కూచిపూడి శిక్షణపొంది నేడు రంగప్రవేశంలోనే అద్భుత నృత్యప్రదర్శనతో అశేషప్రేక్షకులను మంత్రముగ్ధులను కావించింది. శ్రీత నృత్యప్రదర్శనను ముందుగా శ్రీమహాగణపతే సురపతే అంశంతో ప్రారంభించి శ్రీత్యాగరాజ కృతి సదామదిన అంశాన్ని శృతి లయబద్ధంగా కోమలంగా హావభావాలను ప్రదర్శిస్తూ జగదానంద కారక, మహాశక్తి, కృష్ణం కలియసఖి సుందరం, ఎందాక నేజూతు, చివరిగా తిల్లానా అంశాన్ని అత్యంత అద్భుతంగా ప్రదర్శించి అదరహో అనిపించుకొంది. గురు అలేఖ్య నృత్యదర్శకత్వం, నట్టువాంగం, ఆర్.వినోద్‌కుమార్ మృదంగం, సాయికుమార్ వయోలిన్, ఆర్.రామకృష్ణ వేణువుతో, సాయిప్రసాద్ వీణ, నరేంద్రకుమార్ డోలుతో చక్కని వాద్యసంగీతాన్నందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.



కిల్ల మైసమ్మ దర్శనం సందర్భంగా సన్మానం చేసిన దృశ్యం

## హైదరాబాద్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**చిన్నకోడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను ఆలయ పాలకవర్గం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్రం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్,ఎంపిపి వైస్ ప్రెసిడెంట్ కీసర పాపయ్య, ఎంపిటిసి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లిలో దర్గా ఉర్సు ఉత్సవాలకు విరాళం

**గుమ్మడిదల, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** బొంతపల్లిలో దర్గా ఉర్సు ఉత్సవాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. గ్రామీణ వాతావరణంలో దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంటుందన్నారు. గ్రామ ప్రజల సుఖ సంతోషాలతో, భక్తి మార్గంలో నడిచేందుకు దేవాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్థుల విశ్వసనీయ నమ్మకమని ఆయన తెలిపారు. ఈ దర్గా ఉర్సు ఉత్సవాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా, ఎవరికైనా, ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిండెషామదర్ దర్గా కమిటీ సభ్యులు, గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గ్యారల మల్లేష్, జింక గోపాల్, తుజాల్పూర్ వీరేష్, నర్సింలు, ఎల్లబోయిన వెంకటేష్, బుద్ధుల అశోక్, తుడుము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మడపతి కుమారస్వామికి డాక్టరేట్



డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న డవ్వూర్ వాసి మడపతి కుమారస్వామి

**మనూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని డవ్వూర్ గ్రామానికి చెందిన మడపతి కుమారస్వామి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాల (ఏ)లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమారస్వామికి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ ప్రాచీన భారతీయ చరిత్ర సంస్కృతి, పురావస్తు శాఖ శివకుమార్‌స్వామికి డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో పీజీ హిస్టరీ, ఆర్కియాలజీ, మ్యూజియాలజీ, ఆర్కైవల్ సైన్స్, మానుస్క్రిప్ట్‌లలో డిప్లొమాలు, బిఈడీ పూర్తి చేసుకున్న కుమారస్వామి 2012లో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోన అధ్యాపకులుగా, ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా, కామారెడ్డి జిల్లా దోమకొండ జూనియర్ కళాశాలలో పనిచేశారు. పదోన్నతిపై దర్పల్లి డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుమారస్వామికి డాక్టరేట్ రావడం పట్ల డవ్వూర్ గ్రామస్థులతో పాటు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కుమారస్వామి డాక్టరేట్ పట్టాను ఆందుకోవడం పట్ల గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,సిబ్బంది, జిల్లా అధికారులు విద్యావేత్తలు, సంగారెడ్డి జిల్లా అధికారులు అభినందించారు.

## భూమన్న సేవలు మరిచిపోలేనివి

### -టిఎస్ఎండిసిఐ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్



తుమ్మ భూమన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎర్రోళ్ళ శ్రీనివాస్

**గజ్వేల్, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):** దళితుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన తుమ్మ భూమన్న మనమధ్యలో లేరనే విషయం గుర్తుకు వస్తే బాధ మరిచిపోలేనిదని టిఎస్ఎండిసిఐ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో తుమ్మ భూమన్న సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుమ్మ భూమన్న అనతికాలంలోనే రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా దళితుల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. గ్రామాల్లో అక్షర ప్రభ కార్యక్రమం పేరుతో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరప్రభ కార్యక్రమం చేపట్టి నిరక్షరాస్యత నిర్మూలనకోసం పాటుపడిన గొప్ప వ్యక్తి తుమ్మ భూమన్న అన్నారు. అనంతరం తుమ్మ భూమన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి అమరావతి, డిబిఎఫ్ జాతీయ నాయకుడు శంకర్, మైస రాములు, ఏగొండస్వామి, చిప్పల యాదగిరి, వివిధ ప్రజాసంఘాల నాయకులు కొడకండ్ల నర్సింలు, బొగ్గుల చందు, శివకుమార్, వేణు, బాల్‌నర్సయ్య, బాల్‌లింగం, మన్నె కృష్ణ, దేశబోయిన నర్సింలు, మాస్టర్‌జీ, ఉప్పర మల్లేశం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎంట్రెన్స్ పరీక్షలు

**నర్సాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** ఆదివారం నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి బుచ్యానాయక్ తెలిపారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ ఎంట్రెన్స్ పరీక్షలు నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. కాగా ఈ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ ఎంట్రెన్స్ పరీక్షలకు 138 మంది విద్యార్థులను అలర్ట్ చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఆదివారం నాడు జరిగిన ఈ ఎంట్రెన్స్ పరీక్షలకు 134 మంది విద్యార్థులు హాజరవ్వగా 4 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రంలో ఎంట్రెన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఓ బుచ్యానాయక్ తెలిపారు. కాగా ఈపరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెంట్ గా శ్రీశైలం వ్యవహరించగా డిపార్ట్‌మెంట్ అధికారిగా సామ్యానాయక్ వ్యవహరించారు.

## పుస్తెలు, మెట్టెల అందజేత

**చిన్నకోడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కావేరి వివాహ నిమిత్తం ఆదివారం బిఎస్పీ నియోజకవర్గం నాయకులు మంద పాండు పుస్తెమట్టెలు బహుకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఎస్పీ నిరుపేదలకు అండగా నిలుస్తుందన్నారు.భవిష్యత్‌లో బిఎస్పీ ఆధ్వర్యంలో పేదలకోసం మరిన్ని సేవకార్యక్రమాలు చేపడుతామన్నారు.కార్యక్రమంలో మంద వనజ, మాచూరి సురేష్, స్వప్నరెడ్డి, శిరీష, ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

# రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### సంగారెడ్డిలోని 38వార్డులలో 6 ప్యాకేజీలుగా పనుల విభజన, టెండర్ల ప్రక్రియ పూర్తి



సంగారెడ్డి మున్సిపాలిటి కార్యాలయం

**సంగారెడ్డి మున్సిపాలిటి డిసెంబరు 18, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మున్సిపాలిటీ అబివృద్ధికి మరో ముందడుగు పడింది. సంగారెడ్డి అబివృద్ధికి సిఎం ఇచ్చినహమీకి మొక్షం లభించింది. నిధుల మంజూరుకు సంబంధించి ఇప్పటికే ఉత్తర్వులు జారీకాగా, ఇప్పుడు నిధులు మంజూరు కావడంతో పనులుచేపట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలుచేపట్టారు. మున్సిపాలిటీలోని 38 వార్డులు ఉన్నాయి. 50 కోట్లతో ఆయా వార్డులో చేపట్టవలసిన పనులను గుర్తించి, మొత్తం మున్సిపాలిటి పరిధిలో చేపట్టే పనులను 6 ప్యాకేజిలుగా గుర్తించారు. మొదటి ప్యాకెజి జనరల్ గా గుర్తించారు. 939.50లక్షలతో చేపట్టే పనులు ఉన్నాయి. ఇందులో అన్నివార్డులు కవరయ్యాలా రూపొందించారు. 2వ ప్యాకెజిలో 966,00 లక్షలతో పనులు చేపట్టనున్నారు. ఇందులో 1వ వార్డు నుండి 10వ వార్డలను చేర్చారు. 3వ ప్యాకేజిలో 11వ వార్డు నుండి 19వ వార్డు వరకు చేర్చారు. ఈ ప్యాకెజీలో 974.00 లక్షలతో పనులు చేపట్టను న్నారు. 4వ ప్యాకెజిలో 20వ వార్డు నుండి 30వ వార్డు వరకు చేర్చారు. ఈప్యాకెజిలో 880.50 లక్షలతో పనులు చేపట్టనున్నారు. 5వప్యాకెజిలో 31వ వార్డు నుండి 38వ వార్డును చేర్చారు. ఈ ప్యాకెజీలో 886.20 లక్షలతో పనులు చేపట్టనున్నారు. 6వ ప్యాకెజిలో 353.80లక్షలతో బిటి రోడ్డు పనులను చేపట్టనున్నారు. ఇందులో మొత్తం 13 వర్కులు ఉన్నాయి. 6వ ప్యాకెజిలో అన్ని వార్డులు కవర్ అయ్యేలా జననల్‌గా గుర్తించారు. ఇందులో గుర్తించిన చోట్లలో బిటి రోడ్లు నిర్మించనున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 50కోట్లతో 315 పనులు చేపట్టనున్నారు. ఇందులో సిసి డ్రైయిన్స్, సిసి రోడ్డు, ప్రహరీ గోడలు, కమ్యూనిటీ భవనాలు, వాటర్ డ్రైన్‌లు, మహిళా భవనాలు, రీడింగ్‌రూమ్, యోగా సెంటర్ భవనం, విశ్రాంత ఉద్యోగుల భవనంవంటి పనులు ఉన్నాయి. 1వ ప్యాకెజిలో 31పనులు, 2వ ప్యాకెజీలో 80పనులు, 3వ ప్యాకేజిలో 76పనులు, 4వ ప్యాకెజీలో 65 పనులు, 5వ ప్యాకెజిలో 50 పనులు,6వ ప్యాకెజీ లో 13 పనులు ఉన్నాయి. మొత్తం 315 పనులు చేపట్టనున్నారు. ఈపనులకు సంబందించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, కొన్ని పనులకు సంబంధించి ఆగ్రిమెంట్లు కూడ పూర్తి అయ్యాయని, మిగితా వాటి అగ్రిమెంట్లు పూర్తి కానున్నాయని, త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులను, ప్రారంభించడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.



ధర్మ ప్రచారం నిర్వహిస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

## ప్రజ్ఞాపూర్ ధర్మ ప్రచారం

**గజ్వేల్, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వ రుల వారి దివ్య ఆశీస్సులతో గీతా జయంతి మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రజ్ఞాపూర్‌లో ఇంటింటికి తిరుగుతూ త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించారు. ఆదిలో భారతదేశం నందు ఆత్మజ్ఞానులు సంపూర్ణంగా ఉండేవారు ఆత్మజ్ఞానం కలవారిని ఇందువులని ప్రపంచ జ్ఞానం కలవారిని ఇంగిత జ్ఞానం కలవారని చెప్పేవారు. అందుకే ఇతర దేశాలు మన దేశాన్ని ఇందుత్వమును బోధించు దేశంగా ఇందూ దేశమని పిలిచారు. త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని భారతదేశానికి పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశ్యంతో త్రైత సిద్ధాంత ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు దేవేందర్, శ్రీనాథ్‌శ్రేష్ఠి, శంకర్, లక్ష్మీనారాయణ, లింగస్వామి, నరేష్, బుచ్చిబాబు, ప్రసాద్, ఉపేందర్, సాయిరాజ్, లత, ధనమ్మ, జయమ్మ, ధనలక్ష్మి, నర్సమ్మ, లావణ్యకుమారి, సుభాషిణి, కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## 19న వేములవాడ నుంచి మున్నూరు కాపుల చైతన్య యాత్ర

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

**సిద్ధిపేట, ప్రభాత వార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పోరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవయ్య మాట్లాడారు. మున్నూరు కాపుల హక్కు సాధనకై ఈ నెల 19న మున్నూరు కాపుల చైతన్య యాత్ర వేములవాడలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రంలో 119 జిల్లాలో కొనసాగుతుందని, చైతన్యాయాత్రలో మున్నూరు కాపులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మూడు ప్రధాన పార్టీలు జిల్లాకు ఒక మున్నూరు కాపుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలో ముందు వరుసలో ఉన్న మున్నూరు కాపులకు రాజకీయంగా సరైన ప్రాధాన్యత లేదని, కాపులు తమ ఉనికి చాటుకోవాల్సిన అవసరం విచ్చిందన్నారు. ఐక్యంగా ఉండి మన ఆశయాలను సాధించడం కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాయకం మల్లయ్య, రాష్ట్ర జర్నలిస్టల ఫోరం కొత్త లక్ష్మణ్, రాష్ట్ర ఉద్యోగ విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సొప్ప పూర్ణ చంద్రశేకర్, సెక్రెటరి అల్లం ఎల్లం, మహిణ వర్కింగ్ అధ్యక్షుడు తాడెపు రజితకృష్ణమూర్తి, సిద్దిపేట రూరల్ అధ్యక్షుడు మరిపల్లి నారయణ, సందుల సతీష్, నాయకులు మరిపల్లి శంకర్, ఆకుల బాలయ్య, ఆకుల కనకయ్య, రాజయ్య, చంద్రం, భూమయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సంజీవరెడ్డి

**మనూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లి గ్రామ సర్పంచ్ రాంచెందర్ చిన్నారులను టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం రాచందర్ నూతన గృహ ప్రవేశం చేయడంతో పాటు ఇరువురు చిన్నారులకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన సంజీవరెడ్డి చిన్నారులను ఆశీర్వదించి సర్పంచ్ రాంచెందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొండి పాటిల్, మాషు పటేల్, శంకరప్ప, గోరైబె, పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



గంగాధర్‌ను సన్మానిస్తున్న బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం సభ్యులు

## జాతీయ సేవారత్న అవార్డుగ్రహీత గంగాధర్‌కు సన్మానం

**నర్సాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బిఆర్ఎస్ మండల కోశాధికారి బండారి గంగాధర్ సమాజసేవలు చేయడం అభినందనీయమని ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ పేర్కొన్నారు. ఆదివారం ప్రముఖ సంఘ సేవకుడు బండారి గంగాధార్ ను జాతీయ బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి ఢిల్లీలో జాతీయ సేవారత్న అవార్డు పురస్కారానికి ఎంపికవడంతో ప్రముఖ సంఘ సేవకుడు బండారి గంగాధార్ నర్సాపూర్ వచ్చిన సంధర్భంగా ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం నర్సాపూర్ డివిజన్ అధ్వర్యంలో శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ మాట్లాడుతూప్రముఖ సంఘ సేవకుడు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత టిఆర్ఎస్ మండల కోశాధికారి బండారి గంగాధర్ ఆపదలో ఉన్నపేదవారిని ఆదుకోవడం, నిరుపేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం చేయడం, పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్ళ కు పుస్తె మెట్టెలు ఉచితంగా ఆందివ్వడం వంటి సమాజసేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల నిరుపేద ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు.

ఈ సందర్బంగా గంగాధర్ చేసిన సేవలను కొనియాడారుఈ సందర్బంగా బాంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం సభ్యులందరు బండారి గంగాధర్‌ను ఘనంగా సన్మానించడం జరి గింది. కార్యక్రమంలోఏఐబిఈఎస్ఎస్ నర్సాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయ సింగ్, ప్రధాన కార్యదర్శి రవిందర్, గౌరవ సభ్యులు ధన్‌సింగ్, జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు తారాసింగ్ జిల్లా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు భారీ ఏర్పాట్లు పూర్తి

### పరిశీలించిన రొండ మల్లారెడ్డి, కల్లూరి హనుమంతరావు

**శివ్వంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న ఇసుగారి వెంకటలక్ష్మీ–మల్లేష్ గురుస్వామి పద్దెనిమిదవ పడి సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి మహ పడిపూజ మహోత్సవానికి రెండు రోజుల నుండి భారీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. కేపీహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు, పూడూరు అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త రొండ మల్లారెడ్డి సహకారంతో ఈ మహోత్సవానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కనీవినీ ఎరగని విధంగా భక్తులకు కనువిందు చేసే సంకల్పంతో స్థానిక సన్నిధానం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో వందలాది మంది అయ్యప్ప స్వాములకు ఆహ్వానం పంపించడం జరిగింది. పెద్దఎత్తున జరిగే ఈ మహ పడిపూజ మహోత్సవానికి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. దీంట్లో భాగంగా నర్సాపూర్ శాసన సభ్యులు చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొరై వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రముఖులు, స్థానిక ప్రజలకు ఆహ్వానాలు అందజేయడం జరిగింది. సుమారు వెయ్యి మంది అయ్యప్ప స్వాములు హాజరయ్యే అవకాశం ఉంది. రెండు వేల మందికి అన్నదాన వితరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# జయంత్యోత్సవాలకు ముస్తాబవుతున్న సిద్ధివినాయకుడు

**న్యాల్‌కల్, 18, ప్రభాతవార్త :**

"కార్యం మే సిద్ధిమాయాంతు ప్రసన్నే త్వయీధాతరి! విఘ్నాన్నిరి నాశమాయాంతు సర్వాణి సుర నాయక!!" అంటూ ప్రతి శుభకార్యానికి ముందు ప్రతి హైందవుడు తమ పనులకు విఘ్నములు కలగకుండా చూడాలని గణనాథున్ని వేడుకుంటారు. అరుదుగా ఉండే గజానథుని ఆలయాలు మండలంలో 3 గ్రామాల్లో స్వయంభూవుగా (రేజింతల్, హద్నూర్, చీకూర్తి) కొలువుదీరి ఉన్నాడు. మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులో 222 సంవత్సరాల క్రితం స్వయంభూవుగా ఉద్భవించిన శ్రీ సిద్ధివినాయకుడికి 223వ జయంతోత్సవాలను ఈ నెల 24నుంచి 28వ తారీఖు వరకు న్విహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు సన్నద్ధమయ్యారు. పరమహంస పార్వీరాజకాచార్య జగద్గురు శంకరాచార్య కంచి కామకోటి పీఠం ఆధీనంలో కొనసాగుతున్న శ్రీసిద్ధివినాయక ఆలయానికి పలు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆలయంలోని విగ్రహం దక్షిణ ముఖానికి ఉండటం ఒక ప్రత్యేకత అయితే విగ్రహానికి చందనలేపనం చేయడం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆలయానికి కులమతాలకు అతీతంగా అందరు చేరుకుని దర్శనం చేసుకోవడం ఇక్కడ మరో విశేషం. ఆలయంలోని విగ్రహ పరిమాణం పెరుగుతోందని భక్తులు, అర్చకులు అంటున్నారు. గతంలో విగ్రహానికి చేయించిన కిరీటం ప్రస్తుతం సరిపోకపోవడమే ఇందుకు ఉదహరించవచ్చు.



ఆలయంలో పూజలందుకుంటున్న సిద్ధివినాయకుడి

**ఆలయంలో విగ్రహం ఉద్భవించిన తీరు...**

ఆలయంలో విగ్రహం ఉద్భవించిన తీరును మరాఠి గ్రంథం 'లఘు భక్తి విజయ' ఆధారంగా పరిశీలిస్తే...కర్ణాటకలోని చింతల్‌గిరి గ్రామానికి చెందిన శ్రీవెంకటేశ్వర జ్యోషి గణపతి, వేంకటేశ్వరుని ఉపాసకులు. ప్రతి ఏడాది ఏడుకొండలపై పద్మావతి సమేతంగా కొలువుదీరిన శ్రీనివాసున్ని దర్శించుకునేందుకు పాదయాత్రన చేరుకుని దర్శించుకునేవారు. ఈ క్రమంలో ఏడుకోండలకు వెళుతున్న క్రమంలో రేజింతల్ గ్రామ శివారులోకి చేరుకోగానే పుష్యమాసం శుద్ధ చవతి రావడంతో గణపతి ఉపాసకులైన జ్యోషివారు నియమనిష్టలతో గణేషుని పూజించడం ప్రారంభించారు. పూజలకు ప్రసన్నుడైన వినాయకుడు భూమిని చీల్చుకుని చిన్న రూపంలో స్వయంభూవుగా ఉద్భవించాడు. నాటి నుంచి అక్కడే పూజలందుకుంటూ దినదినాభివృద్ధి అన్నట్లుగా విగ్రహ పరిమాణం పెరుగుతూవస్తోంది.

**జయంతి కార్యక్రమం వివరాలు...**

డిసెంబరు 24వ తేదీ నుంచి 28వ తారీఖు వరకు ఆలయంలో కొనసాగే పూజా కార్యక్రమ వివరాలు...24న ఉదయం 10–08 గంటల నుంచి వేద ఘోషం, దీప ప్రజ్వలన, ధ్వజారోహణం, స్వస్తి పుణ్యాహవాచనం, స్వామి వారికి అభిషేకం, లక్ష పుష్పార్చన, దేవతా ఆహ్వానం, మహ మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 25, 26వ తేదీలలో ఉదయం 9గంటల నుంచి శ్రీ సిద్ధివినాయక స్వామి వారికి అభిషేకం, గణపతి హవనములు, శతచండీ హవనములు, మహ మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 27న ఉదయం స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, 221 అవకంతర గణపతి అధర్వశీర్ష పురస్సర వివేశఫలపంచామృత అభిషేకం, గణపతి హోమములు శతచండీ హోమములు, హోమ సమాప్తి, మధ్యాహ్నం 2–21 నిమిషాలకు మహ పూర్ణాహుతి, మహానైవేద్యం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం అందచేయడం జరుగుతుందన్నారు. 28న ఉత్సవాలను ముగింపును పురస్కరించుకుని స్వామి వారికి అభిషేకం, ఉదయం 9 గంటలకుశ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామి వారికి సామూహిక కళ్యాణ మహోత్సవము, మధ్యాహ్నం 12గంటలకు మహ మంగళహారతి పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్ రేజింతల్, కార్యదర్శి అల్లాడి నర్సింలులు వివరించారు.



చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే తదితరులు

## కుల వృత్తులకు చేయూతనిస్తున్న సర్కారు

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** కులవృత్తులకు సర్కారు చేయూతనందిస్తూ అండగా నిలుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అదివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గల రిజర్వాయర్‌లో రొయ్య పిల్లలను వదిలిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర సర్కారు మత్స్యకారులకు అండగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బోయినిపల్లి నర్సింగరావు, పెంటమీది శ్రీనివాస్‌గౌడ్, రాగుల మొండయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీ,నాయకులు లక్ష్మణ్, తిరుపతి, దీటి రాజు, రాములు సతీష్, సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 21న తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

**అక్కన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త :** గత ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై ఈనెల 21న అక్కన్నపేటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నాయని మండిపడ్డారు.వెంటనే ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ ధర్నా కార్యాక్రమానికి పార్టీ కార్యకర్తలతో పాటు నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపిపి

**కొండపాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** కుకునూర్‌పల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి నర్సింలు మృతి చెందాడు.అదివారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ రూ. 5వేల ఈజీఎస్ రాష్ట్ర సభ్యులు కొల సద్గుణ రవీందర్ 50 కిలలో బియ్యం, మాజీ సర్పంచ్ బోడపట్ల శివై ఐలం 50 కిలలో బియ్యం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఐలయ్య క్వింటాల్ బియ్యం అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇ ర్ల కనకయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ పాలశంకర్‌గౌడ్, వార్డు సభ్యులు రాచకొండ కనకయ్య,కొంతం రాజు, అశనిరాజు, గౌటి అనిల్ కుమార్, చిన్నరాజుగారి కనకయ్య, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ గ్రామానికి చెందిన మాసపాక లక్ష్మి, లక్ష్మినర్సయ్యల చిన్న కూతురు వినోద వివాహం ఆదివారం జరుగగా స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్ తన సొంత డబ్బులతో పుస్తెమెట్టెలను స్థానిక నాయకులు భూపతిరెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసున్న మారాజు మా సర్పంచ్ అని, గ్రామంలోని ప్రతి ఆడపడుచు వివాహానికి తమ సొంత డబ్బులతో ఉచితంగా పుస్తెమెట్టెలను అందించి వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు గ్రామంలో చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బల్ల నర్సింలు అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిరుపేద కుటుంబాలకు నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు. వీరితో పాటు నాయకులు రాజేశ్‌గౌడ్, వార్డు సభ్యులు ప్రభాకర్, పిఏసిఎస్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, చెక్కలి చంద్రయ్య, జుట్టు సుధాకర్, ఏడెల్లి మల్లేష్, గాందాల వెంకటేష్, ఏడెల్లి బాల్‌నర్సు, రమేష్, బాలస్వామి ఉన్నారు.

## పేదలకు అండగా టిఆర్ఎస్ నాయకులు

**గుమ్మడిదల, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలకు టిఆర్ఎస్ యువనేత, మాజీ ఉపసర్పంచ్ మూడు చింతల నరేందర్‌రెడ్డి గుమ్మడిదల గ్రామంలోని రైస్ మిల్ కార్మికుడైన బక్కోలు కీర్తి రామ్ కుమారుడు రాజు, కొత్తపల్లి పోచమ్మ అనారోగ్యంతో చనిపోయిన సమాచారాన్ని తెలుసుకున్న ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించి నేనున్నానని భరోసా ఇచ్చి, వారికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దత్తాత్రేయ, దాసరి ఆంజనేయులు, గౌస్, యాదగిరి, పడమటి రాజు, చిమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కాజామీయా, కొత్తకృష్ణ, మచ్చేందర్ రెడ్డి, నవీన్, శ్రీకాంత్ చారి, దీక్షిత్, కుంటి పెంటయ్య, మల్లేష్, తుడుం రవి, తుడుం రాజు, సుధాకర్, రమేష్, జాంగిర్, రైస్‌మిల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్ ముట్టడి గోడ పత్రిక విడుదల

**కొందుర్గు, డిసెంబర్ 18, (ప్రభాతవార్త) :** పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య స్థానిక నాయకులతో కలిసి ఆదివారం కలెక్టరేట్ ముట్టడి గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద ప్రజలు ఉండటానికి ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతుంటే వారికి డబుల్ బెడ్ రూంలు ఇస్తామని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయకుండా పట్టణాలలో అక్కడక్కడ డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టి ఇదిగో ఇస్తున్నాం.. అదిగో ఇస్తున్నాం అని ప్రజలకు ఆశ చూపి మభ్యపె డుతున్నారని ఆయన ఆరోపించారు. ఇది ఎంత వరకు సమంజసం అని ఆయన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరుపేదల సమస్యలు తీరడం కోసమే ఈనెల 20వ తేదిన ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమాన్ని ప్రతి నిరుపేద తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు కృష్ణ, బందెమ్మ, యాదమ్మ, పద్మమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.



గాంధీచౌరస్తా లోని ఒక ఇంటిలో దొంగలు చిందరవందర చేసిన దృశ్యం

## పట్టపగలు పట్టణంలో దొంగల దోపిడి ....!

### నగదు,బంగారు వెండి ఆభరణాల చోరీ

**హుస్నాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పట్టణంలోని గాంధీచౌరస్తాలో పట్టపగలు దోపిడీకి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం పట్టపగలు పోతారం(ఎస్) గ్రామానికి చెందిన ఆలేటి మల్లారెడ్డి ఇంట్లో ఈ చోరీకి దొంగలు పాల్పడినట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది.ఈ దోపిడీ ఘటనలో వేయి రూపాయల నగదుతో పాటు అర్ధతులం బంగారం 12 తులాల వెండి చోరీ జరిగినట్లు ప్రాథమిక సమాచారం.

## ఘనంగా పాండురంగస్వామి ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం



ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌కాలనీలో శ్రీశ్రీశ్రీ సాంగ సపరివార సమేత పాండురంగస్వామి వారి ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈవేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయాల అభివృద్దిలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. పాండురంగస్వామి వారి కరుణ ప్రజలందరిపై ఉండాలని అభిలషించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 18 ప్రభాతవార్త : పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి చైర్మన్ ఆర్తి సంపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ముప్పై బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులలో బ్యాచ్‌కు ఒకరిని ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్తి సంపతి మాట్లాడుతూ తమ ఇనిస్టిట్యూట్‌లో సుమారు 4500 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారన్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ అనుభవాలను పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సైంటిస్ట్ డా.మురళీధర్‌ఆచార్య మాట్లాడుతూ ఆధునిక కాలానికి అనుగుణంగా ఎలా ముందుకు వెళ్ళాలో సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అమితంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ డా.శైలేష్‌సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డా.ఎస్‌వి. రమణరావు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి: బిషప్ భాస్కర్

అడ్డగుట్ట,డిసెంబర్ 18 ప్రభాతవార్త: క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని భారత క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు బిషప్ భాస్కర్ ముల్కల తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21న ఎల్బీనస్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ఫాస్టర్లు, ఫాదర్లు, బిషప్‌లు ఇండిపెండెంట్ చర్చిల ప్రతినిధులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు నోవా,ప్రభుకుమార్, ప్రకాశ్ రావ్, షోబ్ జెరుసలేమ్ మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరయ్య బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి



3వ వార్డు ఉత్తరయ్య బస్తీలో టాయిలెట్స్ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,డిసెంబర్ 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డు ఉత్తరయ్య బస్తీలో నివాసం ఉంటున్న వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని శ్రీగణేష్ పౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఉత్తరయ్య బస్తీలో తన సొంత నిధులతో 10 టాయిలెట్స్, బాత్‌రూమ్‌ల నిర్మాణానికి నిర్మాణాకి ఆర్థిక సహాయ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉత్తరయ్య బస్తీకి మరుగుదొడ్ల నిర్మించడంలో ఎవరు సహకరించకపోవడంతో తన సొంత నిధులతో బాత్‌రూమ్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్. ప్రతినిధులు రంగయ్య, మాధవి, రజినీ, చిట్టెమ్మ, వెంకటలక్ష్మి, పార్వతమ్మ, లక్ష్మి, రవి, బిక్షపతి పాల్గొన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్ఠాపన



కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయం కమిటి ప్రతినిధులు వెంకటాచలం, ఆనంద్ గుప్తా తదితరులు

చార్మినార్, డిసెంబరు 18 ప్రభాతవార్త : దూద్‌బౌలిలోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో ఆదివారం విగ్రహ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తమిళినాడులోని మహబలేశ్వరంలో తయారైన అమ్మవారి విగ్రహాన్ని శ్రీ మాత నిర్మాణనంద యోగ భారతి పున: ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సున్నం రాజ్‌హన్,విజయ్ కుమార్ అగర్వాల్,ఆలయ నిర్వాహకులు వెంకటాచలం, దోరేటి ఆనంద్ గుప్తా, వలబోజు శ్రీనివాస చారి,కట్ట అనిల్ కుమార్, అరవింద్ కుమార్ శశిరాజ్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో ఆదర్శవంతంగా కాలనీలు

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్



ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 18 ప్రభాత వార్త : గాజుల రామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డినగర్ కాలనీ ఫేజ్-1లో నూతనంగా చేపడుతున్న కమ్యూనిటీహాల్, ఆలయం, సిసిరోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి నోచుకోని కాలనీలను అన్ని రంగాల్లో నేడు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కాలనీలను అభివృద్ధి చేసేందుకు అవసరమయ్యే నిధులకు వెనుకాడబోమన్నారు. భవిష్యత్తు జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే ట్రాఫిక్, మంచినీరు, డ్రైనేజీ తదితర సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రషీద్‌బైగ్, కస్తూరి బాల్‌రాజ్, ఫాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, నవాబ్, మసూద్, ముసాఖాన్, సింగారం మల్లేష్, కాలనీ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ సుబ్బిరామిరెడ్డి, జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ పద్మగిరి, ట్రెజరర్ రమణ, జాయింట్ సెక్రటరీ శివరాజ్, సజ్జా వెంకటేశ్వరరావు, తునికి రమేష్, నాగ మల్లేష్, నారాయణ నాయుడు, పాల్గొన్నారు.

## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి

### ఎమ్మెల్యే సాయన్న



రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: ప్రజలు పండగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి కేసిఆర్ అన్ని మతాల వారిని సమానంగా ప్రోత్సహిస్తూ పండగలకు ప్రభుత్వం ద్వారా గిఫ్ట్ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో పేద క్రిస్టియన్‌లకు ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నికులాలను, మతాల వారిని సమానంగా గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎస్.శ్రీనివాస్.జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, సి.సంతోష్ యాదవ్, బత్తుల నారాయణ, బాబయ్య యాదవ్, పిట్ల నాగేశ్, బస్తీ పెద్దలు, నాగినేని సరిత, పి.యేసుదాస్, భాస్కర్ ముదిరాజ్, సంతోష్, పరశరామ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వీ ఫర్ ఉమెన్ వార్షికోత్సవం

### అనాథ వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం ఏర్పాటు



వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న డాక్టర్లు

హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త: మనతోటి మనుషులు ఎందరికో మన అవసరం ఉంది. అనునిత్యం వాళ్లకు అండగా లేకపోయినా, మేమున్నామనే ధైర్యం అప్పుడప్పుడు ఇస్తూ, కష్టం వస్తే మేము వస్తాం అనే ధైర్యాన్ని ఇస్తూ ఉండటమే తమ లక్ష్యమని వీ ఫర్ ఉమెన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు డా.ప్రతిభా లక్ష్మీ అన్నారు. ఈమేరకు ఆదివారం రెండోవార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బోడుప్పల్ భారత మాత అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, బిపి, షుగర్ పరీక్షలు చేసి..అనంతరం వారికి భోజనానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈసందర్భంగా ప్రతిభాలక్ష్మీ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం మొదలుపెట్టిన తమ సంస్థ మహిళల్లో ఆరోగ్యం గురించి అవగాహన, అమ్మాయిల్లో విద్యా అవశ్యకతను తెలియజేస్తూ ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్య ఆగిపోకుండా ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకుసాగుతున్నారు. అలాగే కొవిడ్ సమయంలో పేదలకు వంటసరుకులు, గోదావరి వరదల్లో మునిగిపోయిన గ్రామాలకు వెళ్ళి వైద్యశిబిరాలు పెట్టి మందులు అందజేశామన్నారు వివిధ రంగాలల్లో మెరుగైన ప్రతిభ కనబర్చిన మహిళలను సన్మానిస్తూ,మహిళల్లో అత్యధికంగా ఉన్న రొమ్ము క్యాన్సర్ గూర్చి అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు విజయలక్ష్మీ, ప్రతినిధులు డా.విజయలక్ష్మీ, డా.పి.అన్నపూర్ణ, అభిరామ్, కరుణ, అశ్విని, మనోజ్, శోభ, శ్రీనివాస్, జి. జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డుల పంపిణీ



లబ్దిదారులకు ఆసరా గుర్తింపు కార్డులను అందజేస్తున్న నాయకులు

తార్నాక, డిసెంబర్ 18 ప్రభాతవార్త: ప్రభుత్వం అందజేసే ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్, వార్డు మెంబర్ యాదగిరి, శివ తధితరులు తార్నాక లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఆదేశాల మేరకు వృద్దులకు, మహిళలకు ఇబ్బందులు తెలత్తకుండా ఉండేందుకు తాము ఇంటింటికి వెళ్లి గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని చెప్పారు.కిమ్తికాలనీ, నాగార్జునగర్, మారుతినగర్ తధితర ప్రాంతాల్లో కార్డులను పంపిణి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే జయసుధను కలిసిన లష్కర్ నేతలు



మాజీ ఎమ్మెల్యే జయసుధను సన్మానిస్తున్న నాయకులు

తార్నాక, డిసెంబర్ 18 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సినీ నటీ, సికింద్రాబాద్ మాజీ ఎమ్మెల్యే జయసుధను ఆమె నివాసంలో కలిసిశా రు. టీపీసీసీ కార్యదర్శి నేతికార్‌సురేష్ లాల్, నాయకులు ప్రవీణ్‌లాల్ తో పాటు మరి కొందరు జయ సుధను కలిశారు. ఈ సందర్భంగా ఆమె నాయకులు, కార్యకర్తల యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టు గా పనిచేయాలని సూచించినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ జయసుధను పుష్పగుచ్చాన్ని అందించి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

### ఎంఆర్‌పీఎస్ నాయకుల డిమాండ్



లక్ష్మణ్ కు వినతి పత్రం అందచేస్తున్న ఎంఆర్‌పీఎస్ నేతలు

ధర్నాచౌక్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: పార్లమెంట్ శీతాకాల సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌ను వారు కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నేతలు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఎంఆర్‌పీఎస్ చేస్తున్న పోరాటాలకు మద్దతు ఇస్తూ వస్తున్న బీజేపీ పెద్దలు ఇప్పటికైనా పార్లమెంటులో ఏబిసిడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంపీ లక్ష్మణ్‌ను కలసి వినతి పత్రం అందచేశామని తెలిపారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అందుబాటులో లేనందువల్ల నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్‌కు వినతిపత్రం అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నేతలు వి.ఎస్.రాజు మాదిగ, నలిమెల విజయరామాదిగ, బుష్పాక గణేష్ మాదిగ, అరుణ్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఏర్పుల విష్ణుమాదిగ, మంథని శామ్యూల్ మాదిగ, ముషీరా బాద్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ, మలక్‌పేట్ ఇన్‌చార్జి నరసింహ మాదిగ, ఖైరతాబాద్ ఇన్‌చార్జి బోలిగద్ద కుమార్ మాదిగ, కందే రాంకుమార్ మాదిగ, బంజారాహిల్స్ అధ్యక్షులు విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై సవతి ప్రేమ చూపుతున్న కేసిఆర్‌ను నిలదీయాలి

కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసి ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై ముఖ్యమంత్రి కేసిఆర్ సవతి ప్రేమ చూపుతున్నారని కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ ఆరోపించారు. ఆదివారం 4వ వార్డు పికెట్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆర్.కె. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న వారంతా తెలంగాణ బిడ్డలేనని, వారికి కనీసం ఉచిత మంచినీరు సరఫరా చేయడంలో విఫలమైయ్యారన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డుకు రావాలిసిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, విజయానంద్, విజయ్ యాదవ్, సతీష్, అశోక్, కె.మధు, టోపీ శంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## అన్ని కులాల వారికి సమాన న్యాయం

### సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి



కానులకలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని కులాల వారికి సమాన న్యాయం కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశల మేరకు సనత్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చీలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి చేతుల మీదుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ గిఫ్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్, నాని, కృప, మోహన్, అంద్రయ్య, పుష్పలత, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**క్రిస్మస్ కానుకలు పంపిణీ..** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన క్రిస్మస్ కానుకలను ఆదివారం అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి లబ్దిదారులకు అందజేశారు. అమీర్‌పేట్ డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్‌లో రేహుబోత్ ప్రేయర్‌హౌస్, క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చ్‌లలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సురేష్ మనోహర్, జాకోబ్, బెనోని రిచర్డ్, జాయ్ మనోహర్ కలిసి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ ప్రెసిడెంట్ హనుమంతరావు, సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, కూతురు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు కృషి



దళిత వాడల్లో బసయాత్రను ప్రారంభించిన గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నట్లు గడ్డంగంగాధర్ ఫౌండేషన్‌చైర్మన్,టిఆర్ఎస్ నాయకులు గడ్డంశ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు.గడ్డంగంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దళితవాడ బసయాత్రను ఆదివారం గౌలిగూడ సమీపంలోని సంజయ్‌నగర్‌లోశ్రీకారంచుట్టారు.ముందుకుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటా నికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొగురంబస్తీ, కొత్తబస్తీ,వాల్మీకినగర్,ఎల్లగండలబస్తీ తదితరబస్తీ దళితుల నివాసాలకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయాలేదా అన్ని ఆరా తీశారు.అందుకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని,కాని దళితబంధు అందలేదని అనేకమంది దళితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గడ్డంగంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు తమ వంతు ఆర్థిక సహాయం అందచేయడంతోపాటు యువతీ,యువకులకు ఉపాధి కల్పించేందుకుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు.అంగన్‌వాడి చిన్నారులకు యూనిఫాంలను అందచేసినట్లు తెలిపారు. ముమ్ముందు ప్రణాళిక ప్రకారం దళితబస్తీలో బసయాత్రను కొనసాగిస్తామన్నారు.ప్రతిఆదివారం దళితవాడలో బసయాత్రను చేపట్టనున్నట్లు వివరించారు.ఈకార్యక్రమంలోస్థానిక బస్తీవాసులు,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీలోఫర్ వద్ద 400మందికి అన్నదానం



హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: రెడీటూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నీలోఫర్ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రోగులు వారిబంధువులకు సుమారు 400మందికి అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ టీం లీడర్ ప్రకాశ్ మాట్లాడుతూ ఇలా ప్రతిఆదివారం ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద, రైల్వేస్టేషన్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైతే ఆకలితో అలమటిస్తారో అలాంటి వారికి మేమున్నాం అని రెడిటూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్దిశంకర్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామన్నారు. ఈకారక్రమంలో కోఆర్డీనేటర్ ప్రకాశ్ యాదవ్, శివచైతన్య, లక్ష్మణ్, నవీన్,నరేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడిగా పాండయ్య



పాండయ్యకు నియామకపత్రాలను అందిస్తున్న రిటర్నింగ్ అధికారులు వి.మోహన్‌రావు, వి.నాగభూషణం

చిక్కడపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త: వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో రమేశ్‌రెడ్డి 208 ఓట్ల భారీ తేడాతో ఘన విజయం సాధించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎన్నికలు జరగగా మొత్తం 1034 ఓటర్లుండగా కేవలం 398 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 4 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఓట్ల లెక్కింపు జరగ్గా రమేశ్‌రెడ్డికి 301 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి ఆర్.వివేక్‌కు 93 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన వరాల మోహన్‌రావు 208 ఓట్ల తేడాతో రమేశ్‌రెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్కు వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు వెంకటకృష్ణ(బబ్లూ), ఎస్.మురళీకృష్ణ, ఎం.దామోదర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్‌గౌడ్, క్లబ్ ప్రతినిధులు ఆర్.సంతోష్‌గౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, ఎంఎన్.రావు, తమిళ్ రాజు, భగత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

**తనకు ఓట్లు వేసిన వారికి ధన్యవాదాలు..** వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఆర్.వివేక్ మాట్లా డుతూ ఎన్నికల్లో వాకర్ల ఆశీర్వాదంతో తనకు 93 అమూల్యమైన ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఇక నుంచి పార్కు అభివృద్ధికి తాను కూడా భాగస్వామునై అన్ని విధాలుగా అభివృద్ధికి తోడ్పాటును అందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## గోల్నాకలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్‌కానులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని గంగానగర్‌లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బెత్లేహేమ్ చర్చిలో జరిగిన ఈవేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాజరై క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

## 30శాతం జీతాలు పెంచడం చారిత్రక నిర్ణయం

చిక్కడపల్లి, డిసెంబరు 18ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్‌సిలో 30శాతం జీతాలు పెంచడం చారిత్రక నిర్ణయమని టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నూతన అధ్యక్షుడిగా దుర్గం శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జి.రాంబాబుయాదవ్ మాట్లాడుతూ వైద్యరంగంలోను, ఇతర రంగాల్లో ఉన్న కార్మిక, ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు కెసిఆర్ తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకత్వంలో కార్మిక, ఉద్యోగులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ముఖ్యంగా నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర కమిటీ నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.రఫీయుద్దీన్, కోశాధికారి సుభాష్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. 2023 జనవరి మూడవ వారంలో యూనియన్ మొదటి మహాసభలు హైదరాబాద్ నగరంలో నిర్వహించాలని తీర్మానించింది.

## ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా విమల్ ధరంషి

చిక్కడపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త: మహారాష్ట్రలో మీడియారంగంలో సేవలందిస్తున్న చైతలి విమల్ ధరంషిలను నియమించినట్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డబ్ల్యు.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధరంషి మాట్లాడుతూ పార్టీ పంచసూత్రాలైన మాతృప్రేమతో పరిపాలన, ప్రజలందరికి ఉచితంగా విద్య, వైద్యం, దేశవ్యాప్తంగా సంపూర్ణ మద్యపాన నిషేదం, మతసామరస్యాన్ని పాటిస్తూ గోవుకు జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, మానవసేవే మాధవ సేవే తమలక్ష్యమని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించడమే ముఖ్యలక్ష్యంతోపార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ హోదా ఇవ్వడం పట్ల పార్టీ జాతీయ అధ్యక్షుడు కెబి.శ్రీధర్, వర్కింగ్‌ప్రెసిడెంట్,మాజీ మంత్రి మారెప్ప, జాతీయ ప్రధాన కార్యదర్శులు ఉదయలక్ష్మి, యోగేష్ కతరపాల్, ఐపీసీ కార్యవర్గసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ పురోభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని విమల్ ధరంషి తెలిపారు.